Registered No : APTEL/25/A0818
ఇది కద నిజం
సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక
మీ ప్రాంతంలో జరుగుతన్న అవినీతిని బయటపెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలన కథనాలకు కేరాఫ్‌గా నిలిచిన ఇది కద నిజం
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
ఇది కద నిజం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, నియోజకవర్గాల
వారిగా విలేఖరులు కావలెను..
6300490170-9848983329
Www.edikadanijam.com
Edikadanijam@gmail.com
No Monthly Targets
* terms and conditions apply

Registered No : APTEL/25/A0818

# ఇది కద నిజం

సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక

Registered No : APTEL/25/A0818
ఇది కద నిజం
సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక
మీ ప్రాంతంలో జరుగుతన్న అవినీతిని బయటపెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలన కథనాలకు కేరాఫ్‌గా నిలిచిన ఇది కద నిజం
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
ఇది కద నిజం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, నియోజకవర్గాల
వారిగా విలేఖరులు కావలెను..
6300490170-9848983329
Www.edikadanijam.com
Edikadanijam@gmail.com
No Monthly Targets
* terms and conditions apply

ఆదివారం 03-05-2026 | పేజీలు : 4 | వెల : 2/- | సంపుటి :1 | సంచిక : 321 | www.edikadanijam.com | ఎడిటర్ : బాలరాజ్ గౌడ్

## మందుబాబులకు షాక్

### కిక్కు దిగిపోయేలా ధరల పెంపు!


2 లో

న్యూస్ డెస్క్, 02 మే (ఇది కద నిజం): లిక్కర్ ధరలు పెంచేందుకు ప్రభుత్వం సిద్ధమైనట్టు తెలుస్తున్నది. ఈ నెలలోనే పెంపుపై ప్రకటన వచ్చే చాన్స్ ఉన్నది. ఈ మేరకు ఎక్సయిజ్ శాఖకు సర్కారు సంకేతాలు పంపినట్టు సమాచారం. ధరల కమిటీ డిస్టలరీల నుంచి వచ్చిన ప్రపోజల్స్‌ను పరిశీలించే పనిలో నిమగ్నమైనట్టు తెలిసింది. ప్రస్తుత ఉత్పత్తి, వ్యయాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రీమియం బ్రాండ్స్ ఫుల్ బాటిల్‌పై రూ.100 వరకు పెంచే అవకాశం ఉన్నట్టు సమాచారం.


పెరుగుతున్న ఒత్తిళ్లు..

రాష్ట్రంలో ప్రతి రెండేండ్లకోసారి లిక్కర్ ధరలు పెంచడం సాధారణంగా జరుగుతున్నది. బీఆర్ఎస్ హయంలో 2023 మేలో రేట్లు పెంచారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక గత ఏడాది 2025 మేలో లిక్కర్ రేట్లను సవరించాలని కంపెనీలు ఒత్తిడి పెట్టాయి. కానీ కొంత కాలం ఆగాలని ప్రభుత్వం సూచించడంతో మౌనంగా ఉన్నాయి.

## నేడే దేశవ్యాప్తంగా NEET-UG

### ఎంట్రన్స్ టెస్ట్

#### పరీక్షా కేంద్రాల వద్ద అమల్లో సెక్షన్ 163


2 లో

న్యూస్ డెస్క్, 02 మే (ఇది కద నిజం): దేశవ్యాప్తంగా ఆదివారం NEET-UG పరీక్ష జరగనుంది. ఇందుకోసం చీూా అధికారులు పరీక్షా కేంద్రాల వద్ద ఏర్పాట్లు పూర్తి చేశారు. నీట్ పరీక్ష జరగనున్న పరీక్ష కేంద్రాల వద్ద బీఎన్ఎస్ 163 సెక్షన్ అమల్లోకి రానుంది.

## లిక్కర్ స్కామ్‌లో రంగంలోకి ఐటీ


### వేల కోట్ల అక్రమ సంపాదనపై గురి


2 లో

న్యూస్ డెస్క్, 02 మే (ఇది కద నిజం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో సంచలనం రేపిన మద్యం కుంభకోణం కేసులో ఉచ్చు బిగుస్తోంది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగినట్లుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న వేల కోట్ల రూపాయల లిక్కర్ స్కామ్‌పై తాజాగా ఆదాయ పన్ను (ఐటీ) శాఖ దృష్టి సారించింది. ఇప్పటికే ఈ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ముమ్మర విచారణ జరుపుతుండగా, ఇప్పుడు ఐటీ శాఖ కూడా రంగంలోకి దిగడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

ఈ కుంభకోణం ద్వారా సుమారు రూ. 2 వేల కోట్ల మేర అక్రమ సంపాదన చేతులు మారినట్లు దర్యాప్తు సంస్థలు భావిస్తున్నాయి. ఈ భారీ మొత్తానికి సంబంధించిన పన్ను చెల్లింపుల వ్యవహారంపై ఐటీ అధికారులు ప్రధానంగా ఫోకస్ పెట్టారు. దర్యాప్తులో భాగంగా ఈడీ అధికారులు ఏపీ మద్యం స్కామ్‌కు చెందిన కీలక రికార్డులను, ఆర్థిక లావాదేవీల పత్రాలను ఐటీ శాఖకు బదిలీ చేశారు. ఈ పత్రాల ఆధారంగా పన్ను ఎగవేత ఏ స్థాయిలో జరిగిందనే కోణంలో ఐటీ అధికారులు లోతుగా విశ్లేషిస్తున్నారు.

## వాట్సాప్‌లో మెడికల్ కౌన్సిల్ సేవలు



2 లో

న్యూస్ డెస్క్, 02 మే (ఇది కద నిజం): డిజిటల్ సేవలను విస్తరించడంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజలకు, వైద్యులకు మరో శుభవార్త అందించింది. పౌర సేవలను మరింత సులభతరం చేస్తూ, ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ (ఏఎంసీ) సేవలను ఇప్పుడు వాట్సాప్ ద్వారా అందుబాటులోకి తీసుకువచ్చింది. ఆధునిక సాంకేతికతను వినియోగించుకుంటూ ప్రారంభించిన ఈ సదుపాయంతో ఇకపై ఆసుపత్రుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండానే, మొబైల్ ఫోన్‌లో క్షణాల్లో అవసరమైన వైద్య సమాచారాన్ని పొందవచ్చు.

సేవలు పొందే విధానం ఇలా..

అధికారుల సమాచారం ప్రకారం.. ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'మనమిత్ర' వాట్సాప్ నంబర్ ద్వారా ఈ ఏఎంసీ సేవలను యాక్సెస్ చేయవచ్చు. వినియోగదారులు ముందుగా తమ ఫోన్‌లో 9552300009 నంబర్‌ను సేవ్ చేసుకోవాలి. వాట్సాప్‌లోకి వెళ్లి ఆ నంబర్‌కు 'ఐఅ' లేదా 'హాయ్' అని మెసేజ్ పంపాలి. వెంటనే వచ్చే ఆటోమేటెడ్ రిప్లైలో 'ఆరోగ్య శాఖ' ఆప్షన్‌ను ఎంచుకోవాలి. అనంతరం 'ఏఎంసీ సేవలు' ఎంచుకోవడం ద్వారా మీకు కావాల్సిన వివరాలను సులభంగా తెలుసుకోవచ్చు.

అందుబాటులో ఉన్న సేవలు ఇవే..

ఈ సరికొత్త విధానం ద్వారా వైద్యులకు, సామాన్య ప్రజలకు ఒకే వేదికపై వేర్వేరు సేవలను అందుబాటులో ఉంచారు. సమయానికి సరైన సమాచారం అందించడమే లక్ష్యంగా ఏపీ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం, వైద్య ఆరోగ్య శాఖ డిజిటలైజేషన్‌లో ఒక ముఖ్యమైన అడుగుగా పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# తెలంగాణలో అగ్రి-టెక్ విప్లవం




- టీజీ ఆర్గానిక్స్ యాప్ ప్రారంభం
- రైతులకు నేరుగా మార్కెట్
- సేంద్రియ ఉత్పత్తులకు డిజిటల్ వేదిక
- నకిలీ ఉత్పత్తులకు చెక్
- రైతుకు ధర నిర్ణయ హక్కు
- వినియోగదారులకు స్వచ్ఛ ఆహారం
- 50 కిమీ పరిధిలో రైతుల సమాచారం
- 500 మంది రైతులు యాప్‌లో
- 100 రకాల ఉత్పత్తులు అందుబాటులో
- సేంద్రియ సాగుకు కొత్త ఊపు
- తెలంగాణను ఆర్గానిక్ హబ్‌గా లక్ష్యం

న్యూస్ డెస్క్, 02 మే (ఇది కద నిజం): తెలంగాణ వ్యవసాయ రంగంలో మరో విప్లవాత్మక మార్పుకు శ్రీకారం చుడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం దేశంలోనే మొదటిసారిగా సేంద్రియ ఉత్పత్తుల క్రయవిక్రయాల కోసం ప్రత్యేక మొబైల్ యాప్‌ను అందుబాటులోకి తెస్తోంది. ' టీజీ ఆర్గానిక్స్ ' పేరుతో రూపొందించిన ఈ యాప్‌ను ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక - వ్యవసాయ వారోత్సవాల సందర్భంగా ఈ నెల 4న వికారాబాద్ జిల్లా తాండూరులో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆవిష్కరించనున్నారు. నకిలీ సేంద్రియ ఉత్పత్తుల బెడదను నివారించి, వినియోగదారులకు స్వచ్ఛమైన ఆహారాన్ని, రైతులకు గిట్టుబాటు ధరను అందించడమే లక్ష్యంగా రాష్ట్ర విత్తన, సేంద్రియ ధ్రువీకరణ ప్రాధికార సంస్థ ఈ వేదికను సిద్ధం చేసింది.

ప్రస్తుతం రాష్ట్రంలో సేంద్రియ సాగు విస్తీర్ణం గణనీయంగా పెరుగుతోంది. జనవరి 2026 నాటికి సుమారు 10 వేల మంది రైతులు, 24 రైతు ఉత్పత్తిదారుల సంఘాలు కలిసి 50 వేల ఎకరాల్లో రసాయన రహిత సాగు చేస్తున్నారు. అయితే ప్రత్యేక మార్కెటింగ్ సౌకర్యాలు లేక రైతులు దళారులపై ఆధారపడటం లేదా దుకాణాల చుట్టూ తిరగాల్సి వస్తోంది. మరోవైపు మార్కెట్‌లో సేంద్రియం పేరుతో నకిలీ ఉత్పత్తులు విక్రయిస్తూ సామాన్య ప్రజలను మోసం చేస్తున్నారు. ఈ సమస్యకు పరిష్కారంగా.. ప్రభుత్వమే నేరుగా రైతులను, వినియోగదారులను అనుసంధానించేలా ఈ యాప్‌ను రూపొందించింది.

టీజీ ఆర్గానిక్స్ యాప్‌లో ప్రారంభ దశలో ప్రభుత్వ ధ్రువీకరణ పొందిన 100 రకాల ఉత్పత్తులు, 500 మంది రైతుల సమగ్ర సమాచారాన్ని పొందుపరిచారు. వినియోగదారులు తమకు 50 కిలోమీటర్ల పరిధిలో ఉన్న రైతుల వివరాలు, వారి చిరునామా, మొబైల్ నంబర్, లొకేషన్‌ను యాప్ ద్వారా సులభంగా తెలుసుకోవచ్చు. ధర నిర్ణయించే పూర్తి అధికారాన్ని రైతుకే ఇవ్వడం వల్ల మధ్యవర్తుల ప్రమేయం ఉండదు. భవిష్యత్తులో మరిన్ని ఉత్పత్తులను, ఎక్కువ మంది రైతులను ఈ వేదికపైకి తీసుకువచ్చి.. తెలంగాణను సేంద్రియ ఉత్పత్తుల హబ్‌గా మార్చాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

మిగతాది 2 లో..

## ఉద్యోగ సంఘాలతో

### సీఎం రేవంత్ రెడ్డి సమావేశం

#### పీఆర్సీపై కీలక నిర్ణయం


2 లో

న్యూస్ డెస్క్, 02 మే (ఇది కద నిజం):: తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై కీలక ముందడుగు పడింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో సమావేశమై వారి సమస్యలు, డిమాండ్లపై సుదీర్ఘంగా చర్చించారు. ఉద్యోగ సంఘాల జేఏసీ, ఎంప్లాయీస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ నేతలతో జరిగిన ఈ సమావేశంలో పలు కీలక అంశాలు ప్రస్తావనకు వచ్చాయి. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల నేతలు తమ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై సీఎం రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా వైద్య విధాన పరిషత్‌లో పనిచేస్తున్న 13,100 మంది సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడం చారిత్రాత్మక నిర్ణయమని కొనియాడారు.

## తెలంగాణ జాగృతి

### భవిష్యత్ తేల్చేసిన కవిత

#### టీఆర్ఎస్ పార్టీపై కీలక వ్యాఖ్యలు


2 లో

న్యూస్ డెస్క్, 02 మే (ఇది కద నిజం): తెలంగాణ జాగృతి ఎన్జీవోగా మారుతుందని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వెల్లడించారు. జెన్ జీ యువతే లక్ష్యంగా తెలంగాణ రక్షణ సేన ముందుకు వెళ్తుందన్నారు. ప్రశ్నించే గొంతుగా తెలంగాణ రక్షణ సేన పేరుతో ప్రజల ముందుకు వచ్చామని చెప్పారు. శనివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో మీట్ ది ప్రెస్‌లో మాట్లాడిన కవిత తాను స్థాపించిన టీఆర్ఎస్ పార్టీపై పలు కీలక అంశాలు వెల్లడించారు. అందరి జీవితాల్లో వెలుగుల కోసం పోరాడుతామని సర్వోదయ తెలంగాణ కోసం అడుగులు వేస్తున్నామన్నారు. పాంచజన్యం పేరుతో ప్రజల్లోకి వెళ్తున్నామని ఎంత పెద్ద జబ్బు చేసినా పేదలకు ఉచిత వైద్యం అందిస్తామన్నారు. పేదలకు నాణ్యమైన ఉచిత విద్య, వైద్యం అందాలన్నారు. తెలంగాణ ఉద్యమకారుల కోసం లక్ష సూపర్ న్యూమరికల్ ఉద్యోగాలు క్రియేట్ చేయబోతున్నామని చెప్పారు.

Registered No : APTEL/25/A0818
ఇది కద నిజం
ఆదివారం 03-05-2026

# తెలంగాణ జాగృతి భవిష్యత్ తేల్చేసిన కవిత టీఆర్ఎస్ పార్టీపై కీలక వ్యాఖ్యలు

మొదటి పేజీ తరువాయి



అవాకులు చేవాకులు పేలుతున్నారు: ధాన్యం కొనుగోళ్లను కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు రోజుల తరబడి పడిగాపులు గాస్తున్నారని ధాన్యం కుప్పలపైనే రైతులు ప్రాణాలు విడుస్తున్నారన్నారు. ప్రభుత్వాలు ఇస్తున్న హామీల వల్ల ఉపాధి అంటే హాస్యాస్పదం అయిందన్నారు. తాము అధికారంలోకి వస్తే రైతులు రైతుల తమ ధాన్యం అమ్ముకునే విషయంలో ఎలాంటి ఆందోళనలు ఉండవన్నారు. రాష్ట్ర ప్రజలకు అమ్మలా ఉంటానని నేను చెబితే చాలా మంది సోషల్ మీడియాలో అవాకులు చెవాకులు పేలుతున్నారని ఇవాళ్టి ప్రభుత్వాలకు అమ్మతనం లేదు కాబట్టే పరిపాలన సరిగా జరగడం లేదన్నారు. ఇంత పెద్ద సెక్రటేరియట్ కట్టారు కానీ వికలాంగుల కోసం ర్యాంప్స్, ప్రత్యేక టాయిలెట్స్ లేవన్నారు. ఆర్టీసీలో వికలాంగులకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం లేదన్నారు.

సీఎం తెలంగాణలో సిమ్ ఢిల్లీలో:

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ వ్యక్తే అయినా సిమ్ కార్డు మాత్రం ఢిల్లీదని కవిత ఎద్దేవా చేశారు. అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ వాటి అమలుపై మాట్లాడటం లేదన్నారు. మైనార్టీ, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్, ఓవర్ సీస్ స్కాలర్ షిప్‌లు, రిజర్వేషన్లపై సీఎం మాట్లాడటం లేదన్నారు. భూనిర్వాసితులపై పోరాటం చేస్తామన్నారు. వారికి లీగల్ సపోర్టు కూడా అందజేస్తామన్నారు. సాధారణ పరిస్థితుల్లో అయితే తెలంగాణలో 800 రోజుల్లో ఎన్నికలు జరగాల్సి ఉందని ముఖ్యమంత్రి చెబుతున్నట్లు బోనస్ రోజులు కలిపితే 1000 రోజుల్లో ఉన్నాయని ఈ వెయ్యి రోజుల్లో కాళ్లకు బలపం కట్టుకుని తిరుగుతామని కాంగ్రెస్ ను గద్దె దించుతామన్నారు.

# మందుబాబులకు షాక్ కిక్కు దిగిపోయేలా ధరల పెంపు!

న్యూస్ డెస్క్, 02 మే (ఇది కద నిజం): లిక్కర్ ధరలు పెంచేందుకు ప్రభుత్వం సిద్ధమైనట్టు తెలుస్తున్నది. ఈ నెలలోనే పెంపుపై ప్రకటన వచ్చే చాన్స్ ఉన్నది. ఈ మేరకు ఎక్సయిజ్ శాఖకు సర్కారు సంకేతాలు పంపినట్టు సమాచారం. ధరల కమిటీ డిస్టలరీల నుంచి వచ్చిన ప్రపోజల్స్‌ను పరిశీలించే పనిలో నిమగ్నమైనట్టు తెలిసింది. ప్రస్తుత ఉత్పత్తి, వ్యయాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రీమియం బ్రాండ్స్ ఫుల్ బాటిల్‌పై రూ.100 వరకు పెంచే అవకాశం ఉన్నట్టు సమాచారం.

పెరుగుతున్న ఒత్తిళ్లు..

రాష్ట్రంలో ప్రతి రెండేండ్లకోసారి లిక్కర్ ధరలు పెంచడం సాధారణంగా జరుగుతున్నది. బీఆర్ఎస్ హయంలో 2023 మేలో రేట్లు పెంచారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక గత ఏడాది 2025 మేలో లిక్కర్ రేట్లను సవరించాలని కంపెనీలు ఒత్తిడి పెట్టాయి. కానీ కొంత కాలం ఆగాలని ప్రభుత్వం సూచించడంతో మౌనంగా ఉన్నాయి. ప్రస్తుతం పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థితుల కారణంగా మద్యం బాటిల్స్ తయారీపై తీవ్ర ప్రభావం పడింది. బాటిల్స్ తయారీ కోసం ఉపయోగించే గ్యాస్ ధరలు, మద్యం ఉత్పత్తి ఖర్చులు పెరగడంతో కంపెనీలు మద్యం ధరలు పెంచాలని ఒత్తిడి చేస్తున్నాయి.

వచ్చేవారం కమిటీ తొలి భేటీ..

ధరల నిర్ధారణ కోసం ఏర్పాటు చేసిన ముగ్గురు సభ్యుల కమిటీ వచ్చేవారం తొలి సమావేశం నిర్వహించనున్నట్టు తెలిసింది. ఆ సమావేశంలో లిక్కర్ కంపెనీల నుంచి వచ్చిన ప్రపోజల్స్‌ను కమిటీ సమీక్షించనుంది. ప్రస్తుతం లిక్కర్ ఉత్పత్తి కోసం కంపెనీలు చేస్తున్న ఖర్చు, ప్రభుత్వం చెల్లిస్తున్న ధరలను పరిశీలించి ధరల పెంపుపై ప్రభుత్వానికి కమిటీ నివేదిక ఇవ్వనున్నది. కంపెనీలు మాత్రం ధరలు పెద్ద ఎత్తున పెంచాలని కోరుతున్నాయి. వారి డిమాండ్ మేరకు ధరలను పెంచితే ప్రజల నుంచి వ్యతిరేకత వచ్చే ప్రమాదం ఉందని, దానితో పాటుగా గుడుంబా ఉత్పత్తికి ఆస్కారం ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. అందుకని మధ్యేమార్గంగా సాధారణ బ్రాండ్స్‌కు చెందిన ఫుల్ బాటిల్‌పై రూ.60 వరకు, ప్రీమియం బ్రాండ్స్ ఫుల్ బాటిల్‌పై ధర రూ.100 వరకు, ఆ పై కేటాగిరీ బ్రాండ్స్‌పై రూ.120 వరకు పెరిగే అవకాశం ఉందని ఎక్సయిజ్ వర్గాల్లో ప్రచారం జరుగుతున్నది.

ప్రతినెలా రూ.250 కోట్ల అదనపు ఆదాయం..

మద్యం ధరల పెంపుతో ప్రజల నుంచి వ్యతిరేకత రాకుండా ఉండాలని భావిస్తున్న ప్రభుత్వం.. ఇటు సర్కారుతో పాటు అటు కంపెనీలకూ అదనపు ఆదాయం వచ్చేలా ధరలను నిర్ణయించాలని ఆలోచిస్తున్నది. అందుకోసం కమిటీకి ఇప్పటికే పలు సూచనలు చేసినట్టు తెలిసింది. ప్రతినెలా రూ.250 కోట్లు, ఏడాదికి సుమారు రూ.3 వేల కోట్ల వరకు అదనపు ఆదాయం సమకూరేలా ధరలను సమీక్షించాలని ప్రభుత్వం ప్రాథమిక నిర్ణయానికి వచ్చినట్టు సెక్రటేరియట్ వర్గాల్లో ప్రచారం జరుగుతున్నది.

# లిక్కర్ స్కామ్‌లో రంగంలోకి ఐటీ.. రూ. వేల కోట్ల అక్రమ సంపాదనపై గురి



న్యూస్ డెస్క్, 02 మే (ఇది కద నిజం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో సంచలనం రేపిన మద్యం కుంభకోణం కేసులో ఉచ్చు బిగుస్తోంది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగినట్లుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న వేల కోట్ల రూపాయల లిక్కర్ స్కామ్‌పై తాజాగా ఆదాయ పన్ను (ఐటీ) శాఖ దృష్టి సారించింది. ఇప్పటికే ఈ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ముమ్మర విచారణ జరుపుతుండగా, ఇప్పుడు ఐటీ శాఖ కూడా రంగంలోకి దిగడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

రూ. 2 వేల కోట్ల ట్యాక్స్‌పై ఆరా!

ఈ కుంభకోణం ద్వారా సుమారు రూ. 2 వేల కోట్ల మేర అక్రమ సంపాదన చేతులు మారినట్లు దర్యాప్తు సంస్థలు భావిస్తున్నాయి. ఈ భారీ మొత్తానికి సంబంధించిన పన్ను చెల్లింపుల వ్యవహారంపై ఐటీ అధికారులు ప్రధానంగా ఫోకస్ పెట్టారు. దర్యాప్తులో భాగంగా ఈడీ అధికారులు ఏపీ మద్యం స్కామ్‌కు చెందిన కీలక రికార్డులను, ఆర్థిక లావాదేవీల పత్రాలను ఐటీ శాఖకు బదిలీ చేశారు. ఈ పత్రాల ఆధారంగా పన్ను ఎగవేత ఏ స్థాయిలో జరిగిందనే కోణంలో ఐటీ అధికారులు లోతుగా విశ్లేషిస్తున్నారు.

త్వరలో నోటీసులు.. ఆపై కేసు నమోదు

మద్యం స్కామ్‌లో భాగస్వాములై, అక్రమంగా లబ్ధి పొందిన పలువురు నిందితులకు త్వరలోనే నోటీసులు జారీ చేయడానికి ఆదాయ పన్ను శాఖ సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. పన్ను ఎగవేసినట్లు ప్రాథమిక దర్యాప్తులో నిర్ధారణ జరిగితే, వెంటనే ఐటీ శాఖ అధికారికంగా కేసు నమోదు చేయనుంది. కేసు నమోదు ప్రక్రియ పూర్తయిన వెంటనే పూర్తిస్థాయిలో దర్యాప్తును ముమ్మరం చేసి అక్రమార్కుల భరతం పట్టేందుకు ఐటీ అధికారులు సిద్ధమవుతున్నారు. రెండు కేంద్ర దర్యాప్తు సంస్థలు (ఈడీ, ఐటీ) ఏకకాలంలో దర్యాప్తును వేగవంతం చేయడంతో ఈ కేసులో ముందుముందు ఇంకెన్ని సంచలనాలు వెలుగుచూస్తాయోనని సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# వాట్సాప్‌లో మెడికల్ కౌన్సిల్ సేవలు




న్యూస్ డెస్క్, 02 మే (ఇది కద నిజం): డిజిటల్ సేవలను విస్తరించడంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజలకు, వైద్యులకు మరో శుభవార్త అందించింది. పౌర సేవలను మరింత సులభతరం చేస్తూ, ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ (ఏఎంసీ) సేవలను ఇప్పుడు వాట్సాప్ ద్వారా అందుబాటులోకి తీసుకువచ్చింది. ఆధునిక సాంకేతికతను వినియోగించుకుంటూ ప్రారంభించిన ఈ సదుపాయంతో ఇకపై ఆసుపత్రుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండానే, మొబైల్ ఫోన్‌లో క్షణాల్లో అవసరమైన వైద్య సమాచారాన్ని పొందవచ్చు.

సేవలు పొందే విధానం ఇలా..

అధికారుల సమాచారం ప్రకారం.. ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'మనమిత్ర' వాట్సాప్ నంబర్ ద్వారా ఈ ఏఎంసీ సేవలను యాక్సెస్ చేయవచ్చు. వినియోగదారులు ముందుగా తమ ఫోన్‌లో 9552300009 నంబర్‌ను సేవ్ చేసుకోవాలి. వాట్సాప్‌లోకి వెళ్లి ఆ నంబర్‌కు 'ఎఱ' లేదా 'హాయ్' అని మెసేజ్ పంపాలి. వెంటనే వచ్చే ఆటోమేటెడ్ రిప్లైలో 'ఆరోగ్య శాఖ' ఆప్షన్‌ను ఎంచుకోవాలి. అనంతరం 'ఏఎంసీ సేవలు' ఎంచుకోవడం ద్వారా మీకు కావాల్సిన వివరాలను సులభంగా తెలుసుకోవచ్చు.

అందుబాటులో ఉన్న సేవలు ఇవే..

ఈ సరికొత్త విధానం ద్వారా వైద్యులకు, సామాన్య ప్రజలకు ఒకే వేదికపై వేర్వేరు సేవలను అందుబాటులో ఉంచారు. సమయానికి సరైన సమాచారం అందించడమే లక్ష్యంగా ఏపీ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం, వైద్య ఆరోగ్య శాఖ డిజిటలైజేషన్‌లో ఒక ముఖ్యమైన అడుగుగా పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సామాన్య ప్రజల కోసం:

ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న ఓపీ సేవల వివరాలు.

అత్యవసర సమయాల్లో ఆసుపత్రుల్లో రక్త లభ్యతపై సమాచారం.

మందుల నిల్వలు మరియు శస్త్రచికిత్సకు అవసరమైన సామగ్రి లభ్యతపై ఆరా తీసే సదుపాయం.

వైద్యుల కోసం:

రిజిస్ట్రేషన్ వివరాలు, వారి దరఖాస్తుల ప్రస్తుత స్థితి.

రాబోయే సీఎంఈ కార్యక్రమాల సమాచారం.

వైద్యుల క్రెడిట్ పాయింట్ల వివరాలు.

# తెలంగాణలో అగ్రి-టెక్ విప్లవం




న్యూస్ డెస్క్, 02 మే (ఇది కద నిజం): తెలంగాణ వ్యవసాయ రంగంలో మరో విప్లవాత్మక మార్పుకు శ్రీకారం చుడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం దేశంలోనే మొదటిసారిగా సేంద్రియ ఉత్పత్తుల క్రయవిక్రయాల కోసం ప్రత్యేక మొబైల్ యాప్‌ను అందుబాటులోకి తెస్తోంది. ' టీజీ ఆర్గానిక్స్ ' పేరుతో రూపొందించిన ఈ యాప్‌ను ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక – వ్యవసాయ వారోత్సవాల సందర్భంగా ఈ నెల 4న వికారాబాద్ జిల్లా తాండూరులో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆవిష్కరించనున్నారు. నకిలీ సేంద్రియ ఉత్పత్తుల బెడదను నివారించి, వినియోగదారులకు స్వచ్ఛమైన ఆహారాన్ని, రైతులకు గిట్టుబాటు ధరను అందించడమే లక్ష్యంగా రాష్ట్ర విత్తన, సేంద్రియ ధ్రువీకరణ ప్రాధికార సంస్థ ఈ వేదికను సిద్ధం చేసింది.

ప్రస్తుతం రాష్ట్రంలో సేంద్రియ సాగు విస్తీర్ణం గణనీయంగా పెరుగుతోంది. జనవరి 2026 నాటికి సుమారు 10 వేల మంది రైతులు, 24 రైతు ఉత్పత్తిదారుల సంఘాలు కలిసి 50 వేల ఎకరాల్లో రసాయన రహిత సాగు చేస్తున్నారు. అయితే ప్రత్యేక మార్కెటింగ్ సౌకర్యాలు లేక రైతులు దళారులపై ఆధారపడటం లేదా దుకాణాల చుట్టూ తిరగాల్సి వస్తోంది. మరోవైపు మార్కెట్‌లో సేంద్రియం పేరుతో నకిలీ ఉత్పత్తులు విక్రయిస్తూ సామాన్య ప్రజలను మోసం చేస్తున్నారు. ఈ సమస్యకు పరిష్కారంగా.. ప్రభుత్వమే నేరుగా రైతులను, వినియోగదారులను అనుసంధానించేలా ఈ యాప్‌ను రూపొందించింది.

టీజీ ఆర్గానిక్స్ యాప్‌లో ప్రారంభ దశలో ప్రభుత్వ ధ్రువీకరణ పొందిన 100 రకాల ఉత్పత్తులు, 500 మంది రైతుల సమగ్ర సమాచారాన్ని పొందుపరిచారు. వినియోగదారులు తమకు 50 కిలోమీటర్ల పరిధిలో ఉన్న రైతుల వివరాలు, వారి చిరునామా, మొబైల్ నంబర్, లొకేషన్‌ను యాప్ ద్వారా సులభంగా తెలుసుకోవచ్చు. ధర నిర్ణయించే పూర్తి అధికారాన్ని రైతుకే ఇవ్వడం వల్ల మధ్యవర్తుల ప్రమేయం ఉండదు. భవిష్యత్తులో మరిన్ని ఉత్పత్తులను, ఎక్కువ మంది రైతులను ఈ వేదికపైకి తీసుకువచ్చి.. తెలంగాణను సేంద్రియ ఉత్పత్తుల హబ్‌గా మార్చాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

ఇక తెలంగాణలో పంట కొనుగోళ్లు సజావుగా జరిగేలా చూడాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యవసాయశాఖ అధికారులను ఆదేశించారు. రైతులకు మద్దతు ధర కల్పించడం వల్ల ప్రభుత్వంపై ఏటా రూ.3000 కోట్ల భారం పడుతున్నా.. వెనకడుగు వేయమని స్పష్టం చేశారు. త్వరలో జొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి, మార్క్‌ఫెడ్ ద్వారా సేకరణ చేపడతామని వెల్లడించారు. కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎక్కడా ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. తమది రైతు పక్షపాత ప్రభుత్వమని రైతుల సంక్షేమం కోసం చర్యలు తీసుకుంటామని అన్నారు.

# నేడే దేశవ్యాప్తంగా NEET-UG ఎంట్రన్స్ టెస్ట్ పరీక్షా కేంద్రాల వద్ద అమల్లో సెక్షన్ 163




న్యూస్ డెస్క్, 02 మే (ఇది కద నిజం): దేశవ్యాప్తంగా ఆదివారం NEET-UG పరీక్ష జరగనుంది. ఇందుకోసం NTA అధికారులు పరీక్షా కేంద్రాల వద్ద ఏర్పాట్లు పూర్తి చేశారు. నీట్ పరీక్ష జరగనున్న పరీక్ష కేంద్రాల వద్ద బీఎన్ఎస్ 163 సెక్షన్ అమల్లోకి రానుంది. తెలంగాణలో సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఆదివారం ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకూ ఈ సెక్షన్ అమల్లో ఉంటుందని అధికారులు తెలిపారు. ఈ మేరకు ఒక నోటీస్ విడుదల చేశారు. నోటీస్ ప్రకారం.. పరీక్షా కేంద్రానికి 200 మీటర్ల పరిధిలో ఐదుగురికంటే ఎక్కువమంది ఉండకూడదు. గుంపులు గుంపులుగా ఉండకూడదు. పరీక్ష కేంద్రానికి 100 మీటర్ల పరిధిలో జిరాక్స్, ఇంటర్నెట్ సెంటర్లను మూసివేయాలి. ఈ ఆదేశాలను ఉల్లంఘించినవారిపై పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకుంటారు.

దేశవ్యాప్తంగా మెడిసిన్ కోర్సుల్లో ప్రవేశాల కోసం జరిగే ఈ పరీక్షకు సుమారు 22.79 లక్షల మందికిపైగా విద్యార్థులు హాజరు కానున్నారు. ఆదివారం మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకూ పరీక్ష జరగనుండగా.. విద్యార్థులు అరగంట ముందే పరీక్షా కేంద్రానికి చేరుకోవాల్సి ఉంటుంది. 1.30 గంటలకు ఎంట్రీ ఆపేస్తారు. అడ్మిట్ కార్డు, ఫొటోగ్రాఫ్ తప్పనిసరిగా ఉండాలని, వర్షాలు పడే అవకాశాలుండటంతో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని NTA సూచించింది.

# ఉద్యోగ సంఘాలతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశం.. పీఆర్సీపై కీలక నిర్ణయం



న్యూస్ డెస్క్, 02 మే (ఇది కద నిజం):: తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై కీలక ముందడుగు పడింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో సమావేశమై వారి సమస్యలు, డిమాండ్లపై సుదీర్ఘంగా చర్చించారు. ఉద్యోగ సంఘాల జేఏసీ, ఎంప్లాయీస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ నేతలతో జరిగిన ఈ సమావేశంలో పలు కీలక అంశాలు ప్రస్తావనకు వచ్చాయి. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల నేతలు తమ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై సీఎం రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా వైద్య విధాన పరిషత్‌లో పనిచేస్తున్న 13,100 మంది సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడం చారిత్రాత్మక నిర్ణయమని కొనియాడారు. అలాగే చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న పీఆర్సీ అమలు, హెల్త్ కార్డుల జారీ వంటి ప్రధాన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని సీఎంను కోరారు.

రెండేళ్లలో రాష్ట్రంలో 67,760 ఉద్యోగ నియామకాలు

ఉద్యోగుల పట్ల తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగుల కోసమే తొలి నిర్ణయం తీసుకున్నామని, ప్రతి నెలా ఒకటో తేదీకే జీతాలు అందేలా చర్యలు చేపట్టామని వెల్లడించారు. గత రెండేళ్లలో రాష్ట్రంలో 67,760 ఉద్యోగ నియామకాలు చేపట్టినట్లు సీఎం వివరించారు. అలాగే రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలపై కూడా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని సీఎం పేర్కొన్నారు. వంద రోజుల్లో ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లింపుల కోసం రూ.6 వేల కోట్లు విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. దీతో పదవీ విరమణ చేసిన ఉద్యోగుల్లో నెలకొన్న ఆందోళనకు ఉపశమనం లభించే అవకాశం ఉంది.

ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న పీఆర్సీ అంశంపై తక్షణమే నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించినట్లు సీఎం వెల్లడించారు. ఆ నివేదిక ఆధారంగా పీఆర్సీపై ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకుంటుందని స్పష్టం చేశారు. దీంతో ఉద్యోగుల్లో కొత్త ఆశలు చిగురించాయి. ముఖ్యంగా పీఆర్సీ, హెల్త్ కార్డులు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ వంటి అంశాలపై స్పష్టమైన హామీలు రావడంతో ఉద్యోగ సంఘాల నేతలు సంతృప్తి వ్యక్తం చేశారు.

# రేపే తెలంగాణ కేబినెట్ భేటీ!




న్యూస్ డెస్క్, 02 మే (ఇది కద నిజం): రేపు తెలంగాణ కేబినెట్ భేటీ కానుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సోమవారం మధ్యాహ్నం సచివాలయంలో మంత్రి మండలి సమావేశం కానున్నట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై మంత్రివర్గం చర్చించి నిర్ణయం తీసుకోబోతోంది. ముఖ్యంగా సాగునీటి ప్రాజెక్టులు, రైతుల అంశాలపై చర్చించనున్నట్లు సమాచారం. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసేందుకు ఇప్పటికే ప్రభుత్వం అంగీకరించిన నేపథ్యంలో ఈ అంశంపై చర్చించి నిర్ణయం తీసుకోబోతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇదిలా ఉంటే మరికాసేపట్లో ప్రభుత్వ అధికారుల సంఘం నేతలతో సీఎం భేటీ కాబోతున్నారు. దీంతో ఎల్లుండి జరగబోయే కేబినెట్ భేటీలో ప్రభుత్వ ఉద్యోగులకు భారీ తీపి కబురు ఉండబోతోందా అనే చర్చ రాష్ట్ర రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది.

# తెలంగాణలో భానుడి ప్రతాపం ఈ సీజన్లోనే రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు



న్యూస్ డెస్క్, 02 మే (ఇది కద నిజం): తెలంగాణలో ఎండలు మండిపోతున్నాయి. ఏప్రిల్ లోనే ఎండలు దంచికొట్టగా మే నెల ప్రారంభం అవ్వగానే ఉష్ణోగ్రతలు భారీగా పెరిగిపోతున్నాయి. ఈ సీజన్ లోనే రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు నమోదవ్వడం ఆందోళన కలిగిస్తోంది. కొన్ని జిల్లాల్లో ఏకంగా 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. నిజామాబాద్ జిల్లాలో గరిష్టంలో నేడు 46 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. నల్గొండ, నిర్మల్, సిద్ధిపేట జిల్లాల్లో 45,9 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఆదిలాబాద్, పెద్దపల్లి జిల్లాలో 45.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఇక హైదరాబాద్ లోనూ భానుడు ప్రతాపం చూపిస్తున్నాడు. గతంలో లేనంతగా ఎండలు కొట్టడంతో ప్రజలు ఇబ్బందిపడుతున్నారు. ఏదైనా పని ఉంటేనే తప్ప బయటకు రావడంలేదు. దీంతో మధ్యాహ్నం సమయంలో రోడ్లన్నీ ఖాళీగా దర్శనం ఇస్తున్నాయి. ఇక గ్రామాల్లో అయితే మధ్యాహ్నం అసలు ప్రజలు రోడ్లపైకి వచ్చేందుకే బయపడిపోతున్నారు. బయట తిరిగేవాళ్లు ఎండలను తట్టుకునేందుకు ఓఆర్ఎస్, కొబ్బరి నీళ్లు, జూసులు తాగుతున్నారు.

# ఇంటర్ సప్లిమెంటరీ ఫీజు గడువు పెంపు



TELANGANA BOARD OF INTERMEDIATE EDUCATION
'Vidya Bhavan', Nampally, Hyderabad.

File No: TGBIE-EXM/ETT/1/2024-EXAMS-II-TGBIE    Date: 02-05-2026.

PRESS RELEASE

This is to inform that, O/o. Secretary, Telangana Board of Intermediate Education, Hyderabad has **extended the Due Dates for confirmation and Payment of Examination fee with late fee of ₹3,000/-** for both 1st & 2nd year Regular students, Failed students (under General & Vocational streams) to appear for Intermediate Public Advance Supplementary Examinations, May 2026.

| Sl. No. | Fee Particulars | Extended Due Date for confirmation and Payment of Examination fee |
|---|---|---|
| 1 | Last date for payment of examination fee with late fee of ₹ 3,000/- | From 02-05-2026 to 04-05-2026 (5 PM) |

(Issued under the orders of the Secretary, TGBIE, Hyderabad)

02/05/2026
For SECRETARY

To:
The Public Relations Officer, TGBIE.
for kind information & necessary action.

Note: This is not an advertisement item.

న్యూస్ డెస్క్, 02 మే (ఇది కద నిజం): తెలంగాణ ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫీజు చెల్లింపు గడువు విషయంలో తెలంగాణ ఇంటర్ బోర్డు కీలక అప్ డేట్ ఇచ్చింది. సప్లిమెంటరీ ఫీజు గడువును మే4వ తేదీ వరకు పొడిగించింది. ఈ మేరకు శనివారం ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి ప్రకటన విడుదల చేశారు. తాజా ప్రకటన ప్రకారం ఆలస్య రుసుము రూ. 3000 చెల్లించి విద్యార్థులు మే 4వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు సప్లిమెంటరీ పరీక్షల కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. ఫస్ట్, సెకండ్ ఇయర్ రెగ్యులర్ విద్యార్థులతో పాటు పరీక్షల్లో ఉత్తీర్ణులు కాని వారు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చు. సప్లిమెంటరీ పరీక్షలు మే 13 నుంచి మే 21 వరకు జరగనున్నాయి. థియరీ పరీక్షల అనంతరం మే 22 నుంచి 25 వరకు ప్రాక్టికల్ ఎగ్జామ్స్ నిర్వహించనున్నారు.

70 శాతం ఉత్తీర్ణత: కాగా, ఈ ఏడాది ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలను గత నెల 12వ తేదీన ప్రభుత్వం విడుదల చేసింది. ఈ ఏడాది ఇంటర్మీడియట్ పరీక్షల్లో 70 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ద్వితీయ సంవత్సరంలో 75.34 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా, ప్రథమ సంవత్సరం విద్యార్థుల్లో 66.20 శాతం ఉత్తీర్ణులయ్యారు. ఫస్ట్ ఇయర్ పరీక్షలకు మొత్తం 4,89,123 మంది విద్యార్థులు హాజరుకాగా, సెకండ్ ఇయర్ పరీక్షలకు 4,53,932 మంది హాజరయ్యారు.

Registered No : APTEL/25/A0818
ఇది కద నిజం
ఆదివారం 03-05-2026

# పారిస్‌లో ఐఎఫ్జే శతాబ్ది ఉత్సవాలు

## భారత ప్రతినిధిగా సీనియర్ జర్నలిస్ట్ సిల్వేరి శ్రీశైలం ఎంపిక



ఇది కద నిజం,హైదరాబాద్: ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లో నిర్వహించనున్న అంతర్జాతీయ జర్నలిస్టుల సమాఖ్య (IFJ) 100వ వార్షికోత్సవ కాంగ్రెస్ వేడుకల్లో భారత ప్రతినిధిగా సీనియర్ జర్నలిస్ట్ సిల్వేరి శ్రీశైలం పాల్గొననున్నారు. మే 4 నుండి 7 వరకు జరగనున్న ఈ చారిత్రాత్మక సదస్సులో నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్-ఇండియా (NUJI) తరఫున ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా 140కి పైగా దేశాల ప్రతినిధులు హాజరయ్యే ఈ వేదికపై పత్రికా స్వేచ్ఛ, జర్నలిస్టుల భద్రత, మరియు డిజిటల్ యుగంలో వార్తా సేకరణలో ఎదురవుతున్న సవాళ్లపై ప్రధానంగా చర్చలు జరగనున్నాయి. సుదీర్ఘ కాలంగా మీడియా రంగంలో క్రియాశీలకంగా ఉన్న సిల్వేరి శ్రీశైలం, గతంలో (2018-2021) NUJI జాతీయ కార్యదర్శిగా సేవలందించారు. ప్రస్తుతం ఆయన 'ప్రైమ్ 9 ప్లస్' ఛానల్‌లో సెంట్రల్ డెస్క్ ఇన్‌ఛార్జ్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. తన కెరీర్‌లో బల్క్ డ్రగ్ కుంభకోణం, మిలిటరీ డైరీ ఫామ్ అవకతవకలు, ఆర్మీ రిక్రూట్‌మెంట్ స్కామ్ వంటి పలు సంచలనాత్మక ఇన్వెస్టిగేటివ్ కథనాలతో ఆయన జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు. ఈ పర్యటనపై శ్రీశైలం స్పందిస్తూ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశం తరపున అంతర్జాతీయ వేదికపై మన దేశ జర్నలిస్టుల గొంతుకను వినిపించే అవకాశం రావడం గొప్ప గౌరవంగా భావిస్తున్నట్లు తెలిపారు. మారుతున్న సాంకేతిక కాలంలో జర్నలిజం విలువలను కాపాడుతూ, భవిష్యత్తు తరాలకు దిశానిర్దేశం చేసే అంశాలపై ఈ సదస్సులో చర్చించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ ప్రతిష్టాత్మక ఆహ్వానం పట్ల NUJI కార్యవర్గం హర్షం వ్యక్తం చేస్తూ, ఇది దేశంలోని జర్నలిస్టులందరికీ దక్కిన గుర్తింపు అని అభివర్ణించింది.

# ఇంటి డాక్యుమెంట్లు మిస్సింగ్

## సమాచారం అందించిన వారికి నగదు బహుమానం

ఇది కద నిజం, అత్తాపూర్: కిషన్‌బాగ్‌లోని ఎస్.పి. నగర్ (డోర్ నం: 19-5-479/12/1/A) నివాసం నుండి అత్తాపూర్ లోని హుడా కాలనీకి ఇంటి సామాన్లను మారుస్తున్న క్రమంలో ఒక కుటుంబం తమకు సంబంధించిన అత్యంత విలువైన పత్రాలను పోగొట్టుకుంది. ఇందులో ముఖ్యంగా డాక్యుమెంట్ నంబర్: 2226 / 2009 కలిగిన పత్రాలు ఉన్నట్లు బాధితులు తెలిపారు. కిషన్‌బాగ్ నుంచి అత్తాపూర్ వెళ్లే మార్గంలో ప్రయాణిస్తున్న సమయంలో ఈ పత్రాలు ఎక్కడో జారిపోయాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆ మార్గంలో ప్రయాణించే వారు గానీ, లేదా ఇతర వ్యక్తులు ఎవరైనా ఈ డాక్యుమెంట్లను కనుగొంటే, మానవతా దృక్పథంతో వెంటనే స్పందించి 8978790215 అనే ఫోన్ నంబర్‌కు సమాచారం అందించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నారు. ఆ పత్రాలను సురక్షితంగా అందజేసిన వారికి తగిన నగదు బహుమానం కూడా ఇవ్వబడుతుందని బాధితులు ప్రకటించారు.

# పదో తరగతి ఫలితాల్లో బొంతల రమ్యశ్రీ సత్తా



ఇది కద నిజం, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా, మే 2: కామారెడ్డి జిల్లా పిట్లం మండలం చిన్నకొడప్గల్ గ్రామానికి చెందిన బొంతల రమ్యశ్రీ పదో తరగతి ఫలితాల్లో 571 మార్కులు సాధించి మండలంలో తృతీయ స్థానంలో నిలిచి గ్రామానికి గర్వకారణంగా నిలిచింది. ప్రభుత్వ జిల్లా పరిషత్ హైస్కూల్ చిన్నకొడప్గల్‌లో చదువుతున్న ఆమె ప్రతిభకు గుర్తింపుగా ఈ ఫలితం నిలిచిందని గ్రామస్తులు తెలిపారు. రమ్యశ్రీ విజయంతో పాఠశాలకూ గ్రామానికీ మంచి పేరు వచ్చిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, స్థానికులు రమ్యశ్రీని అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. తల్లి తండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.

# ఇందిరమ్మ ఇళ్ళు గృహప్రవేశంలో పాల్గొన్న బాణాల దంపతులు



ఖమ్మం, 02 మే (ఇది కద నిజం): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఖమ్మం నియోజకవర్గం లో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ మొదటి దశ ఇళ్ల నిర్మాణం శరవేగంగా పూర్తవుతున్నాయి. అందులో భాగంగా 46వ డివిజన్ లో నారి శ్రీశైలం,దీప దంపతులు, నిర్మించుకున్న ఇందిరమ్మ 46 వ డివిజన్ లో మొట్ట మొదటి ఇల్లు గృహప్రవేశం చేసిన సందర్భంగా 46 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బాణాల అనిత లక్ష్మణ్ దంపతులు పాల్గొని, ఆ ఇంటికి పెద్దన్నలా వ్యవహరించి కుటుంబ సభ్యులకు బట్టలు పెట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బాణాల లక్ష్మణ్ మాట్లాడుతూ, ఈ డివిజన్ లో ఇందిరమ్మ ఇల్లు నిర్మించిన ప్రతి ఆడబిడ్డ నా తోబుట్టు లాంటిదని, గృహప్రవేశం సందర్భంగా ఒక అన్నలా తోబుట్టు కుటుంబానికి బట్టలు పెట్టి ఆశీర్వదించడం నా ఆనవాయితీ అని అన్నారు. పేదోడి సొంతింటి కలను సాకారం చేసిన, ఘనత మంత్రి తుమ్మల నాగేశ్వరావు దేనని అభివృద్ధి ప్రదాతను ప్రజలు ఎల్లప్పుడూ కంటికి రెప్పలా కాపాడుకుంటారని అన్నారు. యువ నాయకుడు తుమ్మ యుగంధర్ సహకారంతో డివిజన్ లో మొదటి దశ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తయి గృహప్రవేశాలకు సిద్ధమయ్యాయని ఖాళీ స్థలం ఉండి ఇల్లు నిర్మించుకుంటామన్న ప్రతివారికి ఇల్లు నిర్మించే బాధ్యత యుగంధర్ సహకారంతో పార్టీ కార్యకర్తలుగా మేము నిర్వర్తిస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందించే అభివృద్ధి సంక్షేమ ఫలాలను ప్రతి ఒక్కరికి అందే విధంగా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో చీర బీరబ్బ, మంగ రవి, కెమిడి యాదగిరి, మలగ శ్రీకాంత్, అరూరి నరేష్, ఏలూరి సతీష్ చౌదరి, కొండె శివ తదితరులు పాల్గొన్నారు.

# జనావాసాల మధ్య టిప్పర్ల రాకపోకలు.. ఆందోళనలో ప్రజలు



ఇది కద నిజం, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా, మే 3: కామారెడ్డి జిల్లా పిట్లం మండలం గౌరారం గ్రామ శివారులో నూతనంగా ఏర్పాటు చేసిన ఇటుక బట్టి పరిశ్రమకు సంబంధించి టిప్పర్ల ద్వారా మట్టి తరలింపు జనావాసాల మధ్య కొనసాగుతోంది. దీంతో కాలనీల్లో దుమ్ము ధూళి తీవ్రంగా ఎగసిపడుతూ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రత్యేకంగా చిన్నారులు, వృద్ధులు రహదారిపై ప్రయాణించేందుకు ఇబ్బంది పడుతున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. టిప్పర్ల రాకపోకల వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, అలాగే ఇళ్లకు కంపనాల కారణంగా నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ఇటుక బట్టి పరిశ్రమకు ప్రత్యేక దారి ఏర్పాటు చేసి టిప్పర్లను ఆ మార్గంలోనే నడిపించాలని కాలనీ వాసులు అధికారులను కోరుతున్నారు.

# పదవ తరగతి ఫలితాల్లో సత్తా చాటిన అత్తాపూర్ శ్రీ చైతన్య విద్యార్థులు

“ విద్యార్థులను అభినందించిన పాఠశాల ప్రిన్సిపాల్ వింధ్య



ఇది కద నిజం, అత్తాపూర్: తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో అత్తాపూర్ శ్రీ చైతన్య విద్యార్థులు విజయ భేరి మ్రోగించారని పాఠశాల ప్రిన్సిపాల్ వింధ్య తెలిపారు. రంగారెడ్డి జిల్లా రా జేంద్రనగర్ నియోజకవర్గం అత్తాపూర్. పురపాలక పరిధిలోని శ్రీ చైతన్య పాఠశా లలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పదో తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించా రు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ వింధ్య మాట్లాడుతూ మా పాఠశాల నుంచి పదవ తరగతి లో 577 సంధ్య అత్యధిక మార్కులు పొందిన నిహాల్ 576 మార్కులతో మండల స్కూల్లో టాపర్ గా నిలిచింది అన్నారు. పరిణిత 573 మార్కులతో ద్వితీయ స్థానంలో, అమాన్ షైక్ 572 మార్కుల తో మూడో స్థానంలో, అదేవిధంగా యువన్న 569 మార్కులతో నాలుగో స్థానంలో,550పైగా మార్కులతో 21 మంది, 500 పైగా మార్కులతో 41 మంది.విద్యార్థులు సత్తా చాటారని ఈ ఫలితాలు ఉపాధ్యాయులు, అందరి కృషి వల్లే సాధ్య మైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం విద్యార్థులను తల్లిదండ్రులను అభినందించి సన్మానిం చడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఏజీఎం శివరామకృష్ణ, ఆర్ ఐ అనిత, డీన్ రాజేంద్ర, సి బ్యాచ్ ఇన్ ఛార్జ్ రాజు, ఇంచార్జి షార్ధ మత,ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక నియోజకవర్గ స్థాయి సమావేశం



కూకట్ పల్లి, 02 మే (ఇది కద నిజం): సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక నియోజకవర్గ స్థాయి సమావేశం శనివారం కూకట్పల్లిలో ఎన్ కె ఎన్ ఆర్ గార్డెన్స్ లో వినోద్ సాంఘిక సంక్షేమ శాఖ, విజయ్ కుమారి డిస్టిక్ ఎడ్యుకేటివ్, హనుమంత్ డిప్యూటీ కమిషనర్, స్వామి కూకట్పల్లి ఎంఆర్ఓ, శ్రీనివాస్ బాలానగర్ ఎమ్మార్వో, రవీంద్ర మండల్ ఎగ్జిక్యూటివ్, సుబ్బారావు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, అధికారుల తో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో విస్తృతస్థాయి అవగాహన కల్పించడం, పాలనలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించడం, స్థానిక సమస్యలు మరియు అభివృద్ధి ప్రాధాన్యతలను గుర్తించడం, ఈ సమావేశ లక్ష్యం అంటూ అధికారులు పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం కొనసాగిస్తున్న పథకాలు రైతుభరోసా ఇందిరమ్మఇళ్లు మహాలక్ష్మి గృహజ్యోతి సన్నరకం వరి బోనస్ చేయూతపెన్షన్లు కల్యాణలక్ష్మి తదితర పథకాలతోపాటు భవిష్యత్తులో అమలు చేయబోయే పథకాలగురించి అధికారులు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమానికి పార్టీ తరఫున హాజరైన టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ మాట్లాడుతూ ప్రజలే కేంద్రంగా పారదర్శకత ధ్యేయంగా ప్రజల భాగస్వామ్యంతో స్థానిక అభివృద్ధి అవసరాల గుర్తింపు తద్వారా వాటి పరిష్కారం కోసం అవసరమైన కార్యాచరణ ప్రణాళిక ఏర్పాటుకు ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజల మధ్య నేరుగా సత్సంబంధాల కోసం ఈ కార్యక్రమం తోడ్పడుతుందన్నారు కార్యక్రమంలో విద్యాశాఖ రెవెన్యూ సిఎంసి పోలీసు తదితర శాఖల అధికారులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కావున నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్ , డివిజన్ అధ్యక్షులు ,బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు , యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్ సి సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు ,సేవ్ దళ్ నాయకులు మరియు కార్యకర్తలు మరియు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నారాయణపేటలో ఘనంగా పూలే-అంబేద్కర్ 4వ జాతర మహాసభ విజయవంతం



నారాయణపేట, 02 మే (ఇది కద నిజం): నారాయణపేట జిల్లా కేంద్రంలోని శీలా గార్డెన్‌లో పూలే-అంబేద్కర్ 4వ జాతర బహిరంగ మహాసభ ఘనంగా, విజయవంతంగా జరిగింది. ఈ మహాసభ సాయంత్రం 6 గంటలకు భారం బావి నుండి శీలా గార్డెన్ వరకు నిర్వహించిన భీమ్ ర్యాలీతో ప్రారంభమైంది. ర్యాలీలో వందలాది మంది యువకులు, మహిళలు, పెద్దలు, కళాకారులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న గ్రామాలు, మండలాల నుండి వచ్చిన ప్రజలు డప్పులు, ఆటపాటలతో పూలే-అంబేద్కర్ నినాదాలు చేస్తూ సభా ప్రాంగణానికి చేరుకున్నారు. ఈ జాతర నిర్వహణలో కమిటీ సభ్యులు ముఖ్య పాత్ర పోషించారు. కమిటీ అధ్యక్షుడిగా యు. మహేష్, గౌరవ అధ్యక్షుడిగా భరత్, ప్రధాన కార్యదర్శిగా చిన్నయ్య, ఉపాధ్యక్షులుగా చిన్ని కృష్ణ, మాధవ్, కోశాధికారిగా చంటి, సహాయ కార్యదర్శులుగా రమేష్, హన్మంతు బాధ్యతలు నిర్వర్తించారు. మహిళా విభాగం నుండి హాజమ్మ (జోగిని వ్యవస్థ నిర్మూలన), ఈశ్వరమ్మ, అనిత, నాగమ్మ, పద్మ పాల్గొన్నారు. బొర్ర బాల్‌రాజ్, ప్రవీణ్ గజలప్ప కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. బహిరంగ సభకు ఈశ్వరమ్మ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా హాజరైన విశారధన్ మహారాజ్ (బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ చైర్మన్) పూలే-అంబేద్కర్ సిద్ధాంతాలపై ప్రేరణాత్మక ప్రసంగం చేశారు. ముఖ్యంగా అంబేద్కర్ అనే పదానికి అర్థం ఏమిటి అనే అంశంపై వివరణ ఇచ్చి శ్రోతలను ఆలోచనలో ముంచారు. చివరగా కమిటీ అధ్యక్షుడు మహేష్ మాట్లాడుతూ, సభ విజయవంతంగా ముగిసిన సందర్భంగా పోలీస్ శాఖకు, మీడియా మిత్రులకు, సహకరించిన సభ్యులకు అభినందనలు తెలిపారు.

# మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా పనిచేస్తున్నాం బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్



కుత్బుల్లాపూర్, 02 మే (ఇది కద నిజం): సాయిబాబా నగర్ డివిజన్ పరిధిలోని జైశ్రీరామ్ నగర్ వాసులు లో పెండింగ్ లో నాలా సమస్యను , సీసీ రోడ్డు నిర్మాణ పనులను చేపట్టాలని కోరుతూ కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ని మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్నీ డివిజన్లలో సీసీ రోడ్లతో పాటు అన్ని రకాల మౌలిక వసతులను గత 12 ఏళ్ల కాలంలో కల్పించి అభివృద్ధి పరిచామని, రానున్న రోజుల్లో కూడా ఇంకా ఏమైనా పనులు పెండింగ్లో ఉంటే పరిష్కరించేందుకు కృషి చేస్తామని అన్నారు. అనంతరం అధికారులతో ఫోన్లో మాట్లాడిన ఎమ్మెల్యే సిసి రోడ్ల నిర్మాణానికి ప్రణాళికలు రూపొందించి వెంటనే పనులు ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వారాల వినోద్ కుమార్, రాజ్ కుమార్ ముదిరాజు, జై శ్రీరామ్ నగర్ జనరల్ సెక్రెటరీ వేణు ముదిరాజ్, వైస్ ప్రెసిడెంట్ అనిల్ కుమార్, అడ్వైజర్ శివాజీ, బంగారయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ మధు సుధన్ రెడ్డీ, కృష్ణ ముదిరాజ్, రామకృష్ణ, అశోక్, సురేందర్ రెడ్డి, సంజయ్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు మరియు పి.సి.సి మెంబర్ మొహమ్మద్ కు జావిద్ తెలంగాణ రాష్ట్ర సేవాదళ్ ఘనంగా నివాళులు



ఖమ్మం/హైదరాబాద్, 02 మే (ఇది కద నిజం): శనివారం ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు మరియు పి.సి.సి మెంబర్ మొహమ్మద్ జావిద్ అకాల మరణం సూర్యాపేట జిల్లా పిల్లల మర్రి దగ్గర ఏదైతే ఆక్సిడెంట్ లో మరణించడం జరిగింది. జావిద్ చిత్రపటానికి హైదరాబాద్ ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో సేవాదళ్ సమర్థ శిక్షణ శిబిరంలో సంతాప సభ నిర్వహించడం జరిగింది. దీంట్లో ముఖ్యఅతిథిగా రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మద్దేల జితేందర్ జాతీయ సేవాదళ్ కమాండర్ దేవేందర్ శర్మ జి, స్టేట్ సేవాదళ్ సెక్రటరీ అబూబకర్ సిద్ధిక్ జి మరియు ఖమ్మం జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్, మరియు ఖమ్మం సేవాదళ్ టీం సభ్యులు బడే మియా, జానీ శ్రీనివాస్, నాలుగో డివిజన్ జానీ, మరియు హైదరాబాద్ లో ఉన్నటువంటి సేవాదళ్ టీం సభ్యులందరూ మరియు మహిళా సేవాదళ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని జావిద్ కి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.

# సినిమా న్యూస్



## మెగా కోడలి ఫ్యామిలీ ఎంటర్టైనర్

మెగా కోడలు లావణ్య త్రిపాఠి ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం 'సతీ లీలావతి' ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. చాలా కాలం తర్వాత లావణ్య లీడ్ రోల్‌లో కనిపిస్తున్న ఈ చిత్రానికి 'భీమిలీ కబడ్డీ జట్టు', 'SMS' వంటి సక్సెస్‌ఫుల్ చిత్రాల దర్శకుడు తాతినేని సత్య దర్శకత్వం వహించారు. 'శాకుంతలం' ఫేమ్ మలయాళ నటుడు దేవ్ మోహన్ ఇందులో హీరోగా నటించగా, భార్యాభర్తల మధ్య జరిగే సరదా గొడవలు, ఎమోషన్స్‌ను మేళవించి ఒక పూర్తిస్థాయి ఫ్యామిలీ ఎంటర్టైనర్‌గా దీనిని తెరకెక్కించారు. ఈ సినిమాను మే 8, 2026న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేసేందుకు చిత్ర యూనిట్ ముహూర్తం ఖరారు చేసింది. ఈ సందర్భంగా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. సీనియర్ నరేష్, సప్తగిరి, వీటీవీ గణేష్ కీలక పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి మిక్కీ జే మేయర్ సంగీతం అందించారు.




## అవమానాలు నాకు కొత్తేమీ కాదు

మూగజీవాల పట్ల తనకు ఉన్న ప్రేమను చాటుకుంటూనే, వాటిపై జరిగే అన్యాయాన్ని ప్రశ్నించడంలో రష్మీ గౌతమ్ ఎప్పుడూ ముందుంటారు. తాజాగా, రాజకీయ నాయకులు నిర్వహించిన ఒక నిరసన ర్యాలీలో ఎడ్లను హింసించారంటూ ఆమె చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో పెద్ద దుమారాన్నే రేపుతున్నాయి. ఇంధన ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా వైసీపీ నేత భూమన అభినయ్ రెడ్డి తిరుపతిలో ఒక వినూత్న ర్యాలీ చేపట్టారు. పెట్రోల్ ధరలు పెరిగాయని చెప్పడానికి ఒక ఆటోను ఎడ్ల బండిపై ఉంచి ప్రదర్శించారు. ఈ ఫోటోలు చూసిన రష్మీ వెంటనే స్పందించారు. "మీ రాజకీయ ప్రచారం కోసం ఆ నోరు లేని మూగజీవాలపై అంత బరువు వేస్తారా? ఇది పక్కాగా జంతు హింసే" అని సోషల్ మీడియా వేదికగా మండిపడ్డారు. రష్మీ పోస్ట్‌పై కొందరు రాజకీయ మద్దతుదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ఆమెను వ్యక్తిగతంగా దూషించడం మొదలుపెట్టారు. దీనిపై రష్మీ ఎక్కడా భయపడకుండా తనదైన శైలిలో కౌంటర్ ఇచ్చారు. "నన్ను విమర్శించడం మీకు కొత్త కావొచ్చు, కానీ నాకు కాదు. గతంలో పండుగల్లో జంతువులను బలి ఇవ్వొద్దంటే తిట్టారు. ఏనుగుల చర్మాన్ని అంకుశంతో చీలుస్తుంటే ప్రశ్నించినందుకు నన్ను దేశద్రోహి అని కూడా ముద్ర వేశారు.

అయినా సరే నేను నా గళాన్ని వినిపిస్తూనే ఉంటాను. నా పోరాటాన్ని ఆపను" అని కుండబద్దలు కొట్టారు. ప్రజలు సమస్యను పరిష్కరించడం మానేసి, ఒక తప్పును మరో తప్పుతో పోలుస్తూ తప్పించుకుంటున్నారని ఆమె విమర్శించారు. ఒక జంతువు గురించి మాట్లాడితే మనుషుల గురించి మాట్లాడరేంటి అని కొందరు, వేరే జంతువుల గురించి మాట్లాడరేంటి అని మరికొందరు ప్రశ్నిస్తున్నారని ఆమె అన్నారు. "నేను ఏ పార్టీకి వ్యతిరేకం కాదు. ఏ రాజకీయ పార్టీ అయితే జంతువుల సంక్షేమం కోసం, వాటి రక్షణ కోసం చట్టాలు చేసి చిత్తశుద్ధితో పనిచేస్తుందో.. ఆ పార్టీకి నేను బహిరంగంగా మద్దతు ఇస్తాను" అని రష్మీ ప్రకటించి అందరినీ ఆశ్చర్యపరిచారు. జంతువుల పట్ల క్రూరత్వాన్ని ఎండగట్టడంలో రష్మీ చూపిస్తున్న ఈ తెగింపుపై నెటిజన్లు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. కొందరు ఆమెను నిజమైన యానిమల్ లవర్ అని పొగుడుతుంటే, మరికొందరు మాత్రం ఇది కేవలం పబ్లిసిటీ స్టంట్ అని కొట్టిపారేస్తున్నారు.

## వెంకటేష్ 'ఆదర్శ కుటుంబం'లో తమన్ ఎంట్రీ

మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్, విక్టరీ వెంకటేష్ కాంబినేషన్‌లో రూపొందుతున్న క్రేజీ ప్రాజెక్ట్ 'ఆదర్శ కుటుంబం'. చాలా కాలం తర్వాత వీరిద్దరి కలయికలో సినిమా వస్తుండటంతో ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే, ఈ సినిమాకు సంబంధించి గత కొన్ని రోజులుగా మ్యూజిక్ డైరెక్టర్ విషయంలో జరుగుతున్న ప్రచారానికి తాజాగా తెరపడింది. మొదట ఈ చిత్రానికి 'యానిమల్' ఫేమ్ హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీతం అందిస్తారని వార్తలు వచ్చాయి. కానీ, కొన్ని అనివార్య కారణాల వల్ల ఆయన ఈ ప్రాజెక్ట్ నుండి తప్పుకున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే త్రివిక్రమ్ శిష్యుడు సంగీత దర్శకుడు ఎస్.ఎస్. తమన్ రంగంలోకి దిగారు. తాజాగా చిత్ర పౌర్ణమి సందర్భంగా తమన్ సోషల్ మీడియా వేదికగా ఒక ఫోటోను షేర్ చేస్తూ ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించారు. "ఈ పవిత్రమైన చిత్ర పౌర్ణమి రోజున మా మరో చార్ట్స్ బ్రేకింగ్ ప్రయాణం ప్రారంభమైంది. AK47" అంటూ త్రివిక్రమ్‌తో దిగిన ఫోటోను పోస్ట్ చేశారు. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ బ్యానర్‌పై ఎస్. రాధాకృష్ణ నిర్మిస్తున్న ఈ చిత్రానికి 'హౌస్ నం 47' అనేది ఉపశీర్షిక (ట్యాగ్‌లైన్). తమన్ తన పోస్ట్‌లో 'AK47' అని పేర్కొనడం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. 'ఆదర్శ కుటుంబం' (AK) ట్యాగ్‌లైన్‌లోని '47' కలిపి ఆయన అలా సంబోధించి ఉండవచ్చని అభిమానులు భావిస్తున్నారు. ఈ సినిమాలో వెంకటేష్ సరసన శ్రీనిధి శెట్టి హీరోయిన్‌గా నటిస్తుండగా, నారా రోహిత్ ఒక కీలక పాత్రలో కనిపించబోతున్నట్లు సమాచారం.




## "ఆస్కార్"లో కొత్త రూల్స్

అకాడమీ ఆఫ్ మోషన్ పిక్చర్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్(AMPAS) రాబోయే 99వ ఆస్కార్ 2027 అవార్డుల కోసం విప్లవాత్మక మార్పులను ప్రకటించింది. ఈ కొత్త నిబంధనలు చలనచిత్ర రంగంలో మారుతున్న సాంకేతికత, ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని రూపొందించారు. ఇప్పటి వరకు ఒక నటుడు ఒకే కేటగిరీలో ఒక సినిమాకే నామినేట్ అయ్యే అవకాశం ఉండగా, ఇకపై ఒకే నటుడు ఒకటి కంటే ఎక్కువ విభిన్న పర్ఫామెన్స్ తో ఒకే విభాగంలో నామినేషన్లు పొందే వీలు కల్పించారు. అయితే, ఈ ప్రదర్శనలు ఖచ్చితంగా రచయితలు రాసినవై ఉండాలని, నటుల ముందస్తు అనుమతితో కూడిన 'హ్యూమన్ పెర్ఫార్మెన్స్' మాత్రమే అర్హత పొందుతుందని అకాడమీ స్పష్టం చేసింది. ఏఐ-జనరేటెడ్ నటనకు, కథలకు ఈ నిర్ణయంతో చెక్ పడింది.

అవార్డులపై దర్శకుల పేరు

అంతర్జాతీయ చిత్రాల విభాగంలో కూడా అకాడమీ చారిత్రాత్మక మార్పులు చేసింది. గతంలో ఒక దేశం నుంచి ఒక సినిమాను మాత్రమే అధికారికంగా పంపే అవకాశం ఉండేది, కానీ ఇకపై కాన్స్, వెనిస్, టొరంటో వంటి ప్రతిష్టాత్మక అంతర్జాతీయ చలనచిత్ర వేడుకల్లో అగ్ర పురస్కారాలు గెలుచుకున్న సినిమాలు, ఆయా దేశాలు అధికారికంగా నామినేట్ చేయకపోయినా నేరుగా ఆస్కార్ బరిలోకి దిగవచ్చు. అలాగే, ఈ విభాగంలో అవార్డును దేశం పేరుతో కాకుండా నేరుగా దర్శకుడికే అందించాలని నిర్ణయించారు. దీనివల్ల ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతిభావంతమైన దర్శకులకు, ఇండిపెండెంట్ చిత్రాలకు గ్లోబల్ స్థాయిలో గుర్తింపు పొందే అవకాశాలు మెరుగుపడతాయని అకాడమీ భావిస్తోంది.

ఏఐ కథలకు నో ఎంట్రీ

అంతేకాదు సాంకేతిక, రచన విభాగాల్లో కూడా ఏఐ వినియోగంపై అకాడమీ స్పష్టమైన మార్గదర్శకాలను జారీ చేసింది. స్క్రీన్ ప్లే విభాగానికి సంబంధించి కథ ఖచ్చితంగా 'హ్యూమన్-ఆథర్డ్' కావాలని నిబంధన విధించింది. ఏఐ ని ఒక సాధనంగా ఉపయోగించుకోవడానికి అనుమతించినప్పటికీ, సృజనాత్మకమైన ప్రధాన భాగాలు మాత్రం మనిషి మేధస్సు నుండే రావాలని స్పష్టం చేసింది. వీటితో పాటు కాస్టింగ్ డైరెక్టర్ల గుర్తింపు, గవర్నర్స్ అవార్డుల ప్రక్రియలో మార్పులు చేయడం వంటివి 99వ ఆస్కార్ వేడుకలో కొత్తగా చోటుచేసుకున్న మార్పులుగా తెలుస్తోంది. 99వ ఆస్కార్ అవార్డుల ప్రదానోత్సవం మార్చి 14, 2027న జరగనుంది.

